


## వరద బాధితులకు ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి

దాతల సహకారంతో విజయవాడకు 1.20 లక్షల ఆహార ప్యాకెట్లు తరలింపు

ఆహార ప్యాకింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

8 లో...


18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**ప్రకాశం | బాపట్ల**

బుధవారం 4 సెప్టెంబరు 2024 — పేజీలు 8


# అధైర్యపడొద్దు.. అండగా ప్రభుత్వం





వరద బాధిత కుటుంబాలను ఆదుకుంటాం
అధికారులు అప్రమత్తంగా ఉండాలి
సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలి
వరద పరిస్థితిపై అధికారులతో సమీక్ష
లంక గ్రామాలను పరిశీలించిన మంత్రులు రవికుమార్, సత్యప్రసాద్, ఎంపి కృష్ణప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: కృష్ణానది వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జల దిగ్బంధంలో చిక్కుకుపోయిన లంక గ్రామాలలోని ప్రజలకు కొల్లూరు లాక్‌ల వద్ద నుంచి 40 బోట్ల ద్వారా భోజనం, తాగు నీరు, ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్న ప్రక్రియను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసన సభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాలకు వెళ్తున్న ఆహార పదార్థాల వివరాలను ప్రజాప్రతినిధులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద పరిస్థితిపై అన్ని శాఖల అధికారులతో స్థానిక ఎండిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

కరకట్ట బలహీనపడిన ప్రాంతాలను పరిశీలించి కరకట్ట బలోపేతం చేయాలని మంత్రి రవికుమార్ తెలిపారు. నాణ్యమైన మంచి భోజనం నిర్వాసితులకు అందించాలని అధికారులకు సూచించారు. నాలుగు రోజులుగా అధికారులు పగలు, రాత్రి శ్రమించడం, ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా సమర్థంగా సహాయక చర్యలు చేపట్టారని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. కరకట్ట తెగకుండా బలోపేతం చేయడం అభినందనీయమన్నారు. రహదారిపై పడిన గండ్లు

మిగతా 8లో

# విజయవాడ వరద ప్రాంతాల్లో మంత్రి స్వామి పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, కొండపల్లి, విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మంగళవారం పర్యటించారు. కొండపల్లి, చిట్టినగర్‌లో పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆయన బాధితులలో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆహారం, మంచినీళ్లు పారిశుధ్యం సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆహారం, నీళ్లు అందలేదని ఏ ఒక్కరి నుంచి ఫిర్యాదు రాకూడదని





సూచించారు. ప్రజలు వరదల్లో ఉంటే జగన్ బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ప్రకాశం బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడడం వెనుక వైసీపీ కుట్ర దాగి ఉందనే అనుమానాలు వ్యక్తం చేశారు. వరదల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌కి లేదన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజా సమస్యలపై జగన్ ఏనాడు ఇంటి నుంచి బయటికి రాలేదని, ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మంత్రి స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ఏలూరి ఆపన్నహస్తం

**విజయవాడలో బాధితులకు బాసటగా ఏలూరి**

**45 వేల మందికి ఆహార ప్యాకెట్లు తయారీ**

**ఒక్క ఫోన్‌కాల్‌తో కదిలిన ఏలూరి సైన్యం**

మార్టూరు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద ముంపు బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బాసటగా నిలిచారు. వరద సహాయ చర్యల పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పరిశీలించారు. వరద బాధితుల కష్టాలను చూసి ఎమ్మెల్యే ఏలూరి చలించి తల్లడిల్లి పోయారు. తలపెట్టిన ఏ కార్యాన్ని అయినా పూర్తి స్థాయిలో విజయవంతం చేసే ఎమ్మెల్యే ఏలూరి సమర్థత తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలోని విద్యాధరిపురం, సితార సెంటర్ మరికొన్ని కాలనీలలో సహాయ పనులకు ఇన్చార్జిగా ఎమ్మెల్యే ఏలూరిని నియమించారు. దీంతో ఆ కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి పర్యటించి వరద బాధితుల కష్టాలను చూసి చలించి పోయారు. బాధపడవద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రజలకు ఆహార పానీయాలు అందకపోవడంతో వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వెంటనే మార్టూరులోని క్యాంపు కార్యాలయానికి ఫోన్ చేసి వెంటనే భోజనం ప్యాకెట్లు తయారుచేసి



మిగతా 8లో

# వరద బాధితుల్లో మనోధైర్యం నింపాలి

**విజయవాడలో పర్యటించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**వరద బాధితులకు ఆహార ఫ్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేత**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వరద బాధితుల్లో మనోధైర్యం నింపాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో భవానిపురం, హౌసింగ్ బోర్డు కాలనీలలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. 42, 40వ డివిజన్లు ఇన్‌ఛార్జిగా దామచర్ల జనార్దన్‌ను నియమించారు. ఈ క్రమంలో విజయవాడ 42, 40 డివిజన్‌లోని దామచర్ల విస్తృతంగా పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఒంగోలు నుండి తీసుకోవచ్చిన 30 వేల పులిహార బాక్సులు, 20 వేల వాటర్ బాటిల్స్, 15 వేల బిస్కెట్ పాకెట్స్‌ను భాదితులకు అందజేశారు. వరద నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు ఆహార పొట్లాలు స్వయంగా అందేలా



సమన్వయం చేస్తున్నారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు

మిగతా 8లో

## ముంపు గ్రామాలకు ఆహారం తాగునీరు పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు,లాకు సెంటర్ దగ్గర వరద ముంపునకు గురైనవారికి పడవల ద్వారా ఆహార పదార్థాలు, త్రాగునీరు, మందుల పంపిణీని పర్యవేక్షిస్తున్న రెవిన్యూ, స్టాంప్స్,రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్.లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ పై పర్యవేక్షిస్తున్న కలెక్టర్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణానది పరివాహక లంక గ్రామాలలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం లంక గ్రామాలను పర్యటించారు.ఆయన ఒకరి మోటార్ సైకిల్ పై ప్రయాణించి పరిస్థితులను తిలకించారు.రెవిన్యూ అధికారులు వెంట తీసుకు వెళ్లకుండా మోటార్ సైకిల్ పై వెనక కూర్చుని కరకట్ట ప్రాంతాలను, బాధితులకు సహాయ చర్యలను ఆయన పరిశీలించారు. కరకట్ట పొడవున ఉన్న అధికారులతో సమీక్షించి వసతి సౌకర్యాలను,ఆహార పంపిణీ విధానాన్ని, తాగునీరు సక్రమంగా అందే విధంగా చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య శాఖ సిబ్బందిని అలర్ట్ చేశారు.కలెక్టర్ మోటార్ సైకిల్ పై పయనించటం ఆ ప్రాంత ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది.

## గ్రేస్ ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు ఆహారం పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణా నదికి వరద పోటు ఎత్తడంతో నదీ పరివాహ ప్రాంతాలైన లంక గ్రామాలు గత మూడు రోజుల నుంచి పూర్తిగా నీటిలో మునిగి ఆయా గ్రామాల ప్రజలు ఆహారం, తాగునీటికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా,ప్రభుత్వ యంత్రాంగం చూస్తున్నటువంటి సహాయక చర్యలకు తోడుగా తామున్నామంటూ గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు వరద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు, మంగళవారం ఆహార ప్యాకెట్ తయారు చేయించి లంక గ్రామాల్లోపంపిణీ చేశారు.గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు పచ్చి గళ్ళ అనిల్,అతని మిత్ర బృందం పడవల ద్వారా ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిల్ లను తీసుకెళ్లి వరద బాధిత కుటుంబాలకు అందజేశారు.కార్యక్రమంలో దున్న తిరుపతి,రావూరి నవీన్.రఘు తదితరులు పాల్గొన్నారు.

## పూజకు నిబంధనలు పాటించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా ప్రజలు నియమ నిబ ంధనలు పాటించాలని భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పందిళ్లు నెల కొల్పే కమిటీ సభ్యులు పోలీసు వారి పర్మిషన్ తీసుకొని ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేని యెడల చర్యలు తీసుకుంటామన్నారు. పందిరి ఏర్పాటు చేసేటప్పుడు రహదా రిపై రాకపోకలకు ఇబ్బంది లేకు ండా, పక్కన దారి ఉండేలా చూడాలని సూచించారు. పది మంది కమిటీఉత్సవ కమిటీ ఏర్పడాలని, మండ పాల్లో దీపా రాధనలు చేసే సమయంలో కమిటీ అగ్ని ప్రమాదాలు జరగకుండా బాధ్యత తీసు కోవాలన్నారు.

# ప్రమాదం జరగకుండా కరకట్టపై కట్టలు

రేపల్లే, మేజర్‌న్యూస్: అల్పపీడన ప్రభావం, అధిక వర్షాల నేపధ్యంలో కృష్ణ నదికి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు సంభవించాయి. 2009 లొ 9 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణ నదికి రావటంలో భట్టిప్రోలు మండలం ఓలేరు పల్లేపాలెం వద్ద కరకట్టకు గండి పడి, రేపల్లె పట్టణం వరద తాకిడికి గురైంది. అయితే ప్రస్తుతం 13 లక్షలు క్యూసెక్కుల వరదనీరు కృష్ణ నదికి వదలటంతో ... సోమవారం కృష్ణ నది నిండు కుండలా తొణికిసలాడింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో అధికారులు, నాయకులు, ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఒకానొక దశలో జిల్లా కలెక్టరు రేపల్లెకు వరద పొంచి వుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణములో చాలా మంది వ్యాపారులు ముం దస్తు చర్యలు చేపట్టారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధపడ్డారు. అయితే కరకట్ట పై టీడిపి నాయకులు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ కరకట్ట వీక్ గా ఉన్న ప్రాంతాల్లో ఇసుక బస్తాలు వేస్తూ కొంత పటిష్ట పరిచారు. మరోవైపు అమావాస్య కావటం తో.. సముద్రంలో పోటు పెరిగి వరద ఉధృతి మరింత పెరిగి ఆందోళనగా మారింది. కరకట్టపై వరదనీరు రావటం..



కరకట్ట క్రింద ఉలబోయి నీరు దారాల ఉబికి రావడంతో ప్రజలు బెంబేలెత్తారు. పరిస్థితిని పరిశీలించిన రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్.. ఇసుక బస్తాలు.. గ్రావెల్.. మట్టి.. సిమెంట్ బస్తాలను తెప్పించి తాత్కాలిక మర మ్మతులు చేయించారు. వరద నీరు రాకుండ రాత్రి అంతా కరకట్టపై గస్తీ తిరుగుతూ ఎక్కడ నీరు వస్తుం టే అక్కడ ఇసుక బస్తాలు వేస్తూ కట్టలను పటిష్ట పరి చారు. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయం లో అక్కడకు చేరుకున్న రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి పరిస్థితిని సమీ క్షిచారు. తెల్లవార్లూ కరకట్టపై గస్తీ తిరుగుతూ కట్టలను కాపాడారు . తెల్లవారు జామున 4 గంటల సమ యంలో సముద్రంలో పాటు కనిపించటంతో ఊపిరి పీల్చుకున్నరు.

## శారద ఐటిఐ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

రేపల్లే, మేజర్‌న్యూస్: శారద ఐటిఐ కళాశాలలో చదివిన విద్యా ర్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కాల్గెట్ పామొలెన్ కంపెనీ,టి.హెచ్.కె.జపనీస్ కంపెనీ, నియోక్రాఫ్ట్ మెడికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు జాబ్ మేళా నిర్వహించి 40 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారని వీరికి ఉచిత భోజన సౌకర్య వసతి తో పాటు నెలలకు 15000 రూపాయలు వేతనం అందిస్తారని తెలిపారు ఎంపికైన విద్యార్థులకు ఒక సంవత్సరం పాటు అప్రెంటిస్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కంపెనీ ప్రతినిధులు పి చందు, వరప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు జోత్స్న, ప్లేస్మెంట్ ఆఫీసర్ మండే ప్రసా దు, అన్నం హరీష్ సలాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డేంజర్‌లో గుణంతిప్ప గ్రామము

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండలం అడవులదీవి పంచాయితీ గుణం తిప్ప గ్రామంలో కాల్వ కట్టకు గండిపడింది. గత నాలుగు రోజుల నుండి కుడుస్తున్న అది భారీ వర్షాల వల్ల కాల్వల్లో నీరు ఉదృతంగా పెరగడంతో వంతెన పక్కన కట్టకు గండిపడి నీరంతా చాలలోకి, గ్రామాలలో కి వెళ్తుంది. ఈ విషయం స్థానిక సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు తాసిల్దార్ దృష్టికి సమాచారం అందించారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి డిప్యూటీ తాసిల్దార్ సిబ్బందితో గుణ్ణం తిప్పలోనే గండి పడిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. పై అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుణ్ణం తిప్ప వంతెన పక్కనే ఉన్న కాల్వ గట్టు కు గండిపడిందని దీంతో పంట పొలాలు ముంపుకు గురి అవుతాయని అంతేకాక పక్కనే ఉన్న కాల్వ పై వంతెన ఎన్నో సంవత్సరాల క్రితం



నిర్మించిందని ఆ వంతెన బీటల బారి పగుళ్లు వచ్చి వంతెన కూలిపోయే స్థితిలో ఉందన్నారు. ఈ వంతెనపై ప్రతినిత్యం తుమ్మల, పోటుమెరక, చంద్రమౌళి నగర్, పల్లెపాలెం, గుణ తిప్ప, గ్రామ ప్రజలు అనేక పనులకు వంతెన పై రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఆ వంతెన కూలిపోతే ఆయా గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఆయన నా వేదన చెందుతున్నారు. పై అధికారులు స్పందించి గండి పడిన కట్టను గూర్చి వంతెన మరమ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు. ఆయన వెంట అధికారులు గ్రామస్తులు ఉన్నారు.

## ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం: సీపీఎం డి.రమాదేవి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన వరదల నియంత్రణలో ముందస్తు చర్యలను చేపట్టడంలో ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు విఫలం చెందినట్లు సిపిఎం పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యురాలు ఆరోపించారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు కృష్ణానది చిన్న రేవు వద్ద మంగళవారం ఆమె వరదపరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా లంక గ్రామాల నుండి మెరక ప్రాంతానికి వస్తున్న బాధితులను అడిగి పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో స్పందించకపోవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సి వచ్చిందని,సరైన సదుపాయాలు,పడవలు,బోట్లు లేక ఒడ్డుకు రావడానికి వారికి వసతులు లేకపోవడంతో నీటిలోనే జీవనం చేయాల్సి వచ్చిందన్నారు.ఈమె వెంట బాపట్ల జిల్లా పార్టీ కార్యదర్శిగంగయ్య,బి ఎల్ కే ప్రసాద్, అగస్టీన్, సుధాకర్,గోళ్ళ నాగరాజు,టి కృష్ణమోహన్ పలువురు లంక గ్రామాల రైతులు, కవులు రైతులు పాల్గొన్నారు.



## వరిపంట పొలాలను పరిశీలించిన టీడీపీ మండల కన్వీనర్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు మండలంలో గత వారం రోజులు గా కురిసిన అధిక వర్షాలకు నీటి మంపునకు గురైన వరి పొలాలను డయాగ్నస్టిక్ సైంటిస్ట్ టీం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా సందర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు.విత్తిన ఏడు నుంచి 30 రోజుల మధ్యలో ఐదు రోజుల కన్నా ఎక్కువగా మునిగితే పంట దెబ్బ తినే అవకాశం ఉంటుంది.పిలకల దశలో మునిగితే ఐదు రోజుల వరకు నీట మునిగిన పైరు బతికే అవకాశం ఉంది.నీరు బయటకు పోయిన తర్వాత ఒక ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాషు అదనంగా వేసుకోవాలి. ఈ కార్యక్రమంలో డయాగ్నస్టిక్ సైంటిస్ట్ టీంకు చెందిన డాక్టర్ యాని మృదుల , డాక్టర్ ఉష, డాక్టర్ కామాక్షి, వ్యవసాయ



ఉపసంచాలకులు (డిడిఏ) విజయనిర్మల, ఏడిఏ, డిఆర్సి రత్నకుమారి,బాపట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద్, వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ సుదర్శన్ రావు, అధికారులు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు తదితరుల పాల్గొన్నారు.

## పొలాలను పరిశీలించిన సైంటిస్ట్‌ల బృందం



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నగరం, ఈదుపల్లి గ్రామాల్లో అధిక వర్షానికి నీట మునిగిన వరి పొలాలను బాపట్ల డిడిఏ డిఆర్‌సీ విజయ నిర్మల నేతృత్వంలో సైంటిస్ట్ డాక్టర్ మృదుల, డాక్టర్ ఉషాలు పరిశీలించారు. మంగళవారం వారు రైతులకు తగు సూచనలు చేశారు. పొలాల్లో నీరు తగ్గిన వెంటనే వరిపై తెగుళ్ళ మందు స్ప్రే చేయాలన్నారు. అప్పుడే వరి మొక్కలు ధృడంగా వుంటాయన్నారు. రైతులు పొలాల్లోని నీటిని బయటికి పంపి పైరు రక్షణకు తగు జాగ్రత్తలు తీసికోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసా యాధికారి వి. రమేష్‌బాబు, వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణమోహన్, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్కను తొలగిస్తున్న జనసేన నాయకులు, అధికారులు




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో ఈదుపల్లి రహదారిలో బియమ్ డ్రైన్ ద్వారా వచ్చిన వరద వల్ల పేరుకుపోయిన గుర్రపు డెక్క , చెత్తాచెదారాలు తొలగించడంలో స్థానిక జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం అధికార్లతో కలిసి తొలగించినారు. ఈ సందర్భంగా గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాలువలో వరద ప్రవాహం వల్ల బయటికి బయటికి నీరు ప్రవాహం లేక రైతులు పొలాలలో నీరు నిల్వ ఉండి ఇబ్బందులు పడుతున్నారు. గమనించిన జనసేన నాయకుడు మహిళ నరేష్ యాదవ్ అధికారుల సహాయంతో గొర్రపు డెక్కను తొలగించి. రైతులకు పరిష్కారం మార్గం చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన...

### 'పంచాయతీరాజ్ శాఖలో ఏం జరుగుతోంది'...? అనే కథనానికి లేఖ ద్వారా ఆ శాఖ వివరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం నేటి దిన పత్రిక సూర్య పేపర్‌లో ప్రచురితమైన 'పంచాయతీరాజ్ శాఖలో ఏం జరుగుతోంది...?' అనే కథనానికి ఆ శాఖ డిఈఈ టి. తిరుపతిరావు స్పందించారు. లేఖ ద్వారా పూర్తి వివరణ ఇచ్చారు. ఎస్ఆర్‌లో పేజీలు మాయం వెనుక ఎలాంటి మర్మం లేదని స్పష్టం చేశారు. కథనంలో సూచించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించామని, వాటిలో ఎలాంటి వాస్తవం లేదని లేఖలో పేర్కొన్నారు. ఉద్యోగులతో తాము స్నేహపూర్వకంగా, జబాబిదారితంగా ఉంటామని స్పష్టం చేశారు. బదిలీల ప్రక్రియ కూడా పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. మహిళా ఉద్యోగుల పట్ల సోదరి భావంతో మెలుగుతూ వారి చేత ఉద్యోగ విధులు నిర్వర్తిస్తుంటాము తప్పా, దీంట్లో ఎలాంటి అంశాలకు, విమర్శలకు తావులేదని సూచించారు. పంచాయతీరాజ్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు అధికార, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, కొందరు ఉద్యోగులు చేసే అవాస్తవ, ఆరోపణలు, విమర్శలు నమ్మాల్సిన అవసరం లేదని డిఈఈ తిరుపతిరావు లేఖ ద్వారా స్పష్టం చేశారు.

## కోమలి గ్రామంలో పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కోమలి గ్రామంలోనీట మునిగిన పంట పొలాలనుపరిశీలించి చారు. అనంతరం మంచినీటి చెరువుని పరిశీలించి అధికారులకి చెరువు లో ఉన్నటువంటి జమ్మూ, తూటి కాడ అన్ని శుభ్రపరచమని ఆదేశించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు నెంబర్ నియాజి,క్లస్టర్ ఇంచార్జ్ మోదుగుల శంకర్ రెడ్డి, బాపట్ల తెలుగు యువత కార్యదర్శి కిషోర్ రెడ్డి, వెంకటపతి రాజు, సాంబరాజు, కోమలి గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి,టిడిపి మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి సొపాటి యానెట్ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై అవగాహన పెంచాలి: డా. నళిని



ఒంగోలు, మేజర్‌న్యూస్: 39వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఒంగోలులోని పాపా కాలని అర్బన్ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ జి. రంగకుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ డి. నళిని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ అంధత్వ నివారణ సంఘం ప్రకాశం జిల్లా వారి అధ్యక్షతన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలకు, ఇతర సిబ్బందికి స్థానికులకు నేత్రదానం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్లు ఎం. శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ రవూఫ్, ఎన్ వెంకటేశ్వర్లు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల అనుమతి కోసం వాట్సాప్ ద్వారా నమోదు చేసుకోవాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక వినాయక చవితి పండుగ సందర్భంగా వినా యక మండపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యే కంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చింది.దీనిలో భాగంగానే ప్రజలు 7995095800 అనే మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే నిరభ్యంతర పత్రం కోసం అనుచరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్‌కు వస్తుంది. ఆ తర్వాత ప్రజలు ganeshutsav.appolice.gov.in అనే వెబ్‌సైట్ నం దు గణేష్ మండపం ఏర్పా టు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు మం డపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ చోట, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.

# ఉపాధ్యాయ వృత్తితో పాటు సామాజిక సేవలు

- చక్కా కోటేశ్వరరావుకి అభినందనలు వెల్లువ
- ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు, అవార్డులతో సత్కారం






కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ వృత్తిలో ఉండి చిన్నారులను సమాజంలో రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతూ సామాజిక సేవలు అందిస్తూ చిత్రాలు గీసి తనలో దాగి ఉన్న చిత్ర నైపుణ్యంతో పాటు మహావీరులు త్యాగమూర్తుల జీవిత విశ్లేషణలను సంక్షిప్త పుస్తక రూపంలో అందించి సాక్షాత్ జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రిల చేతుల మీదుగా పురస్కారం అందుకున్న చక్కా కోటేశ్వరరావును పలువురు అభినందిస్తున్నారు. ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం భీమవరం గ్రామానికి చెందిన చక్కా తిరుపాలు, బాలమ్మకు రెండవ సంతానం అయిన చక్కా కోటేశ్వరరావు కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాంశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. గత 22 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ చిత్రాలు గీయడం రచనలు చేయడం వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు బొమ్మలు గీయడంలో ఆసక్తిని పెంచుకొని స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను గీసి పాఠశాలల లోనూ, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులుకు ఈ గీసిన చిత్రాలను తన సొంత ఖర్చులతో ఫ్రేమ్ తయారు చేసి ఉచితంగా కార్యాలయాలకు అందించారు. ఆగస్టు 23న ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతికి ఉప్పు విజయ స్తూపం దేవరం పాడు వద్ద స్టాల్స్‌ను దాదాపు 6 సార్లు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి అందరి మన్ననలు పొందారు. నీతి పద్యాలు ,వేమన పద్యాలు దాదాపు 1000 కాపీలు ముద్రికరించి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. గత 15 సంవత్సరాలుగా ఒంగోలు పరిసర ప్రాంతాల్లో రెండు ప్రాథమిక పాఠశాలలకులోని పిల్లలకు పలకలు నోటి పుస్తకాలు పెన్నులు, పేద విద్యార్థులకు తన కుటుంబ సహకారంతో అందించారు. అలాగే చిత్రకళ ప్రదర్శన ద్వారా హుదూద్ తుఫాన్ సమయంలో 10,000 అప్పటి జిల్లా కలెక్టర్ విజయ్ కుమార్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపించారు. కరోనా కష్టకాలంలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న యాచకులకు నెలరోజుల పాటు ఉచితంగా టిఫిన్ అందించడం జరిగింది. కోవిడ్ సమయంలో ట్రాఫిక్ పోలీసులకు బహుజన టీచర్స్ సహాయంతో వాటర్ బాటిల్స్ బిస్కెట్స్ అందించారు. శాంతినికేతన్‌లోని అనాథ పిల్లలకు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిత్యవసర వస్తువులు అందించారు. కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు సుమారు 75 మందికి పరీక్ష సమయంలో పాడ్స్, స్కేల్, పెన్ ఎరేజర్ ఉచితంగా అందించారు. కబడ్డీలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఇద్దరుకు యూనిఫాం అందించారు. కోర్ట్ స్ట్రీట్ లోని ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం ఒంగోలు మేయర్ గంగాడ సుజాత చేతులమీదుగా ఉచితంగా రాగి జావను అందించారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశ్లేషణ పుస్తకములను వెయ్యి కాపీలను ముద్రీకరించి కొత్తపట్నం ఒంగోలు మద్దిపాడు టంగుటూరు మండలాల్లో ఉన్న పాఠశాలలకు పుస్తకాలను అందిస్తామని కోటేశ్వరరావు తెలిపారు.

# 6న నిత్యవసర వస్తువుల ధరల తగ్గించాలని ధర్నా




ఒంగోలు, మేజర్‌న్యూస్: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ ఈనెల 6వ తేదీన ఒంగోలులో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నారని సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి అన్నారు. మంగళవారం ఒంగోలులో సిపిఐ దేశవ్యాప్త ఆందోళన భాగంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి గెలుపొందిన తర్వాత సామాన్యులను గాలి వదిలేసారు అన్నారు. రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశానందుతున్నాయని, బియ్యము పప్పులు, చింతపండు వంటి నిత్యవసర వస్తువు లతో పాటు కూరగాయల ధరలు కూడా ఆకాశానందు తున్నాయి పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు ఏవి కొనేట ట్టు లేదని తినేటట్లు లేదని ఆందోళన చెందుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ శ్రీనివాసరావు, భూదురి హరికృష్ణ, పీవీ కృష్ణారావు, ఎస్ డి సలార్, సుం దరం నరసింహారావు, డానియల్ వెంకటేశ్వర్లు, సుబ్బారావు పాల్గొన్నారు.

## పేకాట శిబిరాలపై దాడి, నలుగురు అరెస్ట్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మోరవారిపల్లి గ్రామ ంలో పొలములో పేకాట శిబిరంపై హనుమంతుని పాడు ఎస్సై పులి శివ నాగరాజు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.7120లు నగదు, నాలుగు బైకులు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసి సభ్యులు పాత్ర కీలకం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పాఠశాల అభివృద్ధిలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి 2 పద్మావతి అన్నారు. మండలం లోని బివై కాలనీ ఎంపీపీఎస్, పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు కల్లగు ఒంట వెంకట్రావు అధ్యక్షతన ఎస్ఎంసి సభ్యులు అందరూ కలిసి పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్లు, పెన్నులు, ఎరేజర్స్, కలర్ బాక్స్,,వివిధ రకాల వస్తువులతో పాటు పాఠశాలకు కుర్చీలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 టి. పద్మావతి పాల్గొని ఎస్ఎంసి సభ్యులను ఉద్దేశించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విద్యార్థులు అందరినీ పాఠశాలకు పంపించాలని ఎవరూ కూడా డ్రాప్ కాకుండా, విద్యార్థులు చదువుకునేలా చూడాలని వారి భవిష్యత్తు చదువుతూనే మారుతుందన్నారు. విద్యార్థుల ప్రగతిని కూడా పరిశీలించి ఆ పాఠశాల ఉపాధ్యాయుడు వెంకట్రావు గారిని అభినం దించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మానికల రమణయ్య, వైస్ చైర్మన్ బాపట్ల శిరీష, సభ్యులు చేవూరి ఊహ, పొట్లూరి మేరీ, కత్తి నవ్య, కంది కవిత, సిఆర్‌పి శ్రీదేవి, విద్యార్థులు పాల్గన్నారు.

## 1097 నంబర్‌పై ప్రజల్లో అవగాహన పెరగాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని అమ్మన బ్రోలు గ్రామంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రకాశం జిల్లా వైద్యారోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ టోల్ ఫ్రీ హెచ్.ఐ.వి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 నంబరు గురించి ప్రజల్లో చైతన్యం, పరిజ్ఞానం ఎలా తీసుకుని రావాలి అనే విషయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఈ-పంట నమోదు పరిశీలన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలో ఖరీఫ్ పంట నమోదు ఏ విధంగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. బుధవారం మంగళవారం మండలం లో జరుగుతున్న ఖరీఫ్ పంట నమోదు కార్యక్రమమును రాజుపాలెం గ్రామంలో పరిశీలించి పం ట సాగువివరాలను పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఖరీఫ్ పంట నమోదుకు సెప్టెంబర్ 15 ఆఖరి తేదీ అని రైతులందరూ ఈ- పంట నమో దు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా కౌలు రైతులు కౌలు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని, యజ మానులు ఆవిధంగా ముందే ఒప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి మోహన్ రెడ్డి,రాజుపాలెం వ్యవసాయ సహాయకులు మృ దులత, విస్తరణ అధికారి అజయ్, రైతులు పాల్గొన్నారు.

# ఒక్కరి నేత్ర దానంతో నలుగురు అంధులకు చూపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మరణానంతరం ఒకరు నేత్ర దానం చేస్తే నలుగురు కార్నియ అంధులకు చూపు నివ్వవచ్చని ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా వై.ఏడుకొండల రావు తెలియజేశారు. ముఖ్యంగా నేత్ర దాతల సౌకర్యం కోసం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎల్.వి.ప్రసాదు కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కార్నియ కేంద్రం ప్రారంభించామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం ఒంగోలు నందు సక్షం భారత్ సంస్థ తరఫున దివ్యాంగులు నిర్వహించిన నేత్ర దాన పక్షోత్సవ అవగాహన ర్యాలిని డా.ఏడుకొండలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అర్చన మాట్లాడుతూ సెప్టెంబర్ 8వ తేదీ వరకు జరిగే నేత్ర దాన అవగాహన పక్షోత్సవాల సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దాన దాతలగా ప్రజలు తమ పేర్లు స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని కోరారు. సక్షం రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు సిహెచ్ రామాంజనేయులు, సక్షం ప్రకాశం జిల్లా కార్యదర్శి జి.అంజిరెడ్డి, సక్షం కంటి విభాగం బాధ్యులు డి.మల్లిఖార్జున వరప్రసాదు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన దివ్యాంగులు ర్యాలిలో పాల్గొన్నారని, నేత్ర దానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే తమ ఉద్దేశ్యమని తెలియజేశారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటి అద్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, బి.సి.సంక్షేమ సమితి రాష్ర అధ్యక్షులు దన్నారపు మస్తానరావు, ప్రకాశం అవయవ దాతల ఐక్య వేదిక కన్వీనరు జి.నాగే శ్వరరావు, ఐక్య వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్ళూరి వెంకటేశ్వర్లు, అయ్యప్ప మాల గురుస్వామి ఎం.వి.రమణయ్య, మట్టిపూడి ఏడుకొండలు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# కరకట్టపై... అపర భగీరథుడు

- వరద నుంచి పట్టణాన్ని కాపాడిన సైనికుడు
- శివప్రసాద్ సేవలను కొనియాడుతున్న ప్రజలు
- కరకట్ట పటిష్టతకు ఎనలేని కృషి



రేపల్లే, మేజర్‌న్యూస్: అతను రాజకీయ నాయకుడు కాదు.. టిడిపి పార్టీలో ఏ విధమైన పదవులు లేవు.... తన తమ్ముడు రాజకీయ నాయకుడు కావడంతో తమ్ముడు ఆజ్ఞలను శిరసావహిస్తూ తన తమ్ముడు చెప్పిన పనిని సక్రమంగా చేయడం ఆయన గురుతర బాధ్యతగా భావించాడు. అతనే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్.గత రెండు రోజులుగా తీర ప్రాంతాన్ని వణికించిన కృష్ణా నది వరదల సమయంలో తాను నిస్వార్ధంగా అందించిన సేవలను పలువురు కొనియాడుతున్నారు.కృష్ణా నదికి మునుపెన్నడు రాని భయంకరమైన వరదలు రావడంతో ముందస్తు చర్యలలో భాగంగా శివప్రసాద్ కరకట్టపై అపర భగీరధుడు లా తన సోదరుడు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనలతో నిద్రాహారాలు మాని రెండు రోజులు పాటు కరకట్టపై విశేష సేవలు అందించారు. కరకట్టపై తన సహచరుతో.. భట్టిప్రోలు మండలం ఓలేరు నుంచి పెనుమూడి వరకు అక్కడ నుండి లంకెవాని దిబ్బ గ్రామం వరకు ఉన్న దాదాపు 50 కిలోమీటర్ల దూరం కరకట్టను కాపాడుకుంటూ వచ్చారు. గతంలో 2009 లో సంభవించిన వరదల నేపథ్యంలో రేపల్లె పట్టణనికి వరద ముంపు రాకుండా ఉండేందుకు అనేక చర్యలు చేప ట్టారు. ఎప్పటికప్పుడు కరకట్ట పటిష్టతను గుర్తించి ఉన్నత అధికారులకు సమాచారం అందజేసి తన సిబ్బందితో ఇసుక బస్తాలు వేయించటం, సిమెంట్ బస్తాలు వేయించడంతో పాటు, మట్టి తరలించి కరకట్ట పటిష్టతను మెరుగు పరచడానికి విశేష కృషి చేశారు.ఒలేరు... రావి అనంతవరం గ్రామాల మధ్య కరకట్టపై వివిధ చోట్ల వరద నీరు పైకి ప్రవహించడం తోపాటు రోడ్డు కింద భాగంలో నీరు ఉలపడి ఉబికి రావడంతో కరకట్ట తెగిపోతుందని ప్రచారం జరిగింది. అయినా ఏమాత్రం లెక్కచేయ కుండా ఉలబారిన కరకట్టను ఇసుక బస్తాలు మట్టి తరలించి అప్పటికప్పుడు పటిష్ట పరిచి కోతకు గురికాకుండా మెరుగుపరిచారు. ఆదివారం నుండి సోమవారం అర్ధరాత్రి వరకు కరకట్టపై కాపలా ఉండి ఎటువంటి విపత్కర పరిస్థితులు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇతర అధికారులు దెబ్బతిన్న కరకట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. తన సోదరుడు శివప్రసాద్ దగ్గరుండి అన్ని విధాల రక్షణ చర్యలు తీసుకోవడంతో రేపల్లె పట్టడానికి పెను ప్రమా దం తప్పిందని తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. సోద రుని సూచనల మేరకు జిల్లా అధికార యంత్రాం గంతో మమేకమై కరకట్టను బలోపేతం చేశారు. శివప్రసాద్ చూపించిన ధైర్య సాహసాలు పనిచేయాలని తపన పట్టు దల స్ఫూర్తినిచ్చాయని పలువురు నాయకులు తెలిపారు.

## విజయవాడ సహాయక చర్యల్లో నరేంద్ర వర్మ రాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేర కు వరద ముంపుకు గురైన విజయవాడ పట్టణం నందు 64వ డివిజన్ కండ్రిగ ప్రాంతానికి ఇన్చార్జిగా నియమితులైన శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వరద బాధితులను పరామర్శిం చారు అనంతరం నిత్యావసర వస్తువులు పంపిణీపై ఆయన ఆరా తీశారు.ఎవరికి అందలేదని ఫిర్యా దులు రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని జలదిగ్బంధంలో చిక్కుకున్న ప్రజలకు ఆహార పదార్థాల కొరత లేకుండా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## సహాయక చర్యలపై ఎటువంటి ఫిర్యాదులు రాకూడదు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: వరద ప్రవాహం తగ్గిన తర్వాత లంక గ్రామాలలో సహాయక చర్యలపై అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. వరద ముంపు తదుపరి చర్యలపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కొల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ముందుగా టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు, వరదతో దెబ్బతిన్న ప్రాంతాలలో అధికారులు పర్యటించాలని కలెక్టర్ చెప్పారు. లంక గ్రామాలలోని ప్రతి వ్యక్తికి ఆహార పదార్థాలు అందేలా చూడాలన్నారు. భోజన పదార్థాల అందించడంలో ఇబ్బందులు ఎదురైతే పోలీసుల సహకారం తీసుకోవాలన్నారు. భోజనం అందలేదనే ఫిర్యాదులు ఏట్టి పరిస్థితుల్లో రాకూడదన్నారు. సహాయక చర్యలపై డ్రోన్ ల ద్వారా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే నలుగురు అధికారులను సస్పెండ్ చేశామన్నారు. వైద్య శిబిరాలలో సిబ్బంది సంఖ్యను పెంచాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ పునరుద్ధర ణపై విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. పంటల నష్టంపై సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూష్: ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉండి సాయం అందజేస్తుందని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వరద ముంపు ప్రాంతమైన విజయవాడలోని 41వ డివిజన్‌లో ముంపు ప్రాంతాలకు ఇన్చార్జ్‌గా వేయడంతో ఆ ప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ముంపు ప్రాంతాల్లో నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో వారికి అందుతున్న సహాయాన్ని పరిశీలించారు. ఆహారం, నీటిని పంపిణీ చేయడం జరిగింది. బాధితుల నుంచి కష్టాలు, బాధలు తెలుసుకుని వీలైనంత త్వరలో ఆహారం, నీటితో పాటు వైద్యం ఇతర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని బాధితులకు భరోసా ఇచ్చారు. నిత్యం ప్రజలకు తోడ్పాటు అందించేందుకు చంద్రబాబు అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించడమే కాకుండా స్వయంగా బోటులో ఆయన కూడా తిరిగి పరిష్కరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇలాంటి సీఎం దొరకడం మన అదృష్టం అని అన్నారు. హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, ఎక్సయిజ్ కమీషనర్, చీరాల ఎమ్మెల్యే యంయం కొండయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు కోటపాటి జనార్ధన్, స్థానిక నాయకులతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

## విజయవాడ వరద బాధితులకు గోరంట్ల రవికుమార్ చేయూత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు విజయవాడ, రాజధాని పరిసర ప్రాంతాలలో నివాస ప్రాంతాలు నీట మునిగి ఎంతో మంది ఆహారం లేక పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా స్థానిక ఒంగోలులోని శ్రీహర్షిణి విద్యాసంస్థల అధినేత, దర్శి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ చేయూతను అందించారు. విజయవాడ వరద బాధితులకు 2000 మందికిపైగా ఆహారపు ప్యాకెట్లు, వాటర్ బాటిల్‌లను తన సొంత నిధులతో ఏర్పాటుచేసి మంగళవారం నాడు విజయవాడకు పంపించారు. ఇవే కాకుండా గతంలో కూడా ఎన్నో సార్లు విపత్తుల సంభవించినప్పుడు గోరంట్ల రవికుమార్ తన సహాయ సహకారాలు అందించడం జరుగుతూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో విజేత పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ విజేత రమణ, కళాశాల జీఎం శివరాం, కళాశాల డీఎన్ దాది ఆంజనేయులు, దుర్గ ఆంజనేయులు, బాలకృష్ణ, ఇతర అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తించాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలయిన డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్బీ, డిటిఆర్బీ, పరిపాలన విభాగంలోని ఏ,బి,పి సెక్షన్లు, అడిషనల్ ఎస్పీల కార్యాలయాలు, డిపివో స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, ఇన్వార్డ్, అవుట్ వార్డ్, రికార్డు రూమ్‌లను పరిశీలించి ఒక్కొక్క విభాగం పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్సను తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం మరమత్తులు, నవీనకరణ చర్యలకు అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది వారివారి విధులలో అందరూ సమయపాలన పాటించాలని, విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. కార్యాలయ పరిసరాలు పరిశ్రుభంగా ఉంచుకోవాలని, పార్కింగ్ ప్రదేశంలో విధుల్లో ఉన్న సిబ్బంది వాహనాలు మాత్రమే ఉంచాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, డిపివో ఏవో యం. సులోచన, డిసిఆ ర్‌బి ఇంచార్జి ఇన్స్పెక్టర్ వి. సూర్యనారాయణ, ఆర్ఐలు రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఏఏవో ఉస్మాన్ భాషా, డిపివో సూపరింటెండెంట్‌లు శైలజ, సంధాని భాషా, యాస్మిన్ భాను, తదితరులు ఉన్నారు.

## ఎస్పీని కలిసిన మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్కాపురం సబ్ కలెక్టర్ బి. సహధిత్ వెంకట త్రివినాగ్ మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని జిల్లా పోలీస్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్క ను అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చిం చారు.

## జీవ కోటికి మొక్కలు ప్రాణ వాయువు: ఏ.కే.యూ. వి.సి.ప్రొఫెసర్ మూర్తి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : మొక్కలు జీవ కోటికి ప్రాణ వాయువును అందిస్తాయని అందువల్ల చెట్లను పెంచడం ద్వారా ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా కనీసం ఒక్క అయినా నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు. మంగళవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో యూనివర్శిటీ కళాశాల సమీపంలో ఏ.కే.యూ ఎన్.ఎన్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి, ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ మొక్కలు మానవాళికి, జీవకోటికి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్, ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, సి.డి.సి డీన్ డాక్టర్ జి. సోమశేఖర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, ఏ.సి.ఈ డాక్టర్ బి. పద్మజతో బాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి గ్రానైట్స్, శ్రీ గోల్డెన్ గ్రానైట్స్ దాతృత్వం




ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి గ్రానైట్స్, శ్రీ గోల్డెన్ గ్రానైట్స్ యాజమాన్యాలు దాతృత్వం చాటాయి. విజయవాడలో వరద బాధితులకు తమ వంతుగా అండగా నిలిచాయి. మంగళవారం రెండు మినీ లారీల్లో ఆహార ఫ్యాకెట్లు తరలించారు. ఆదపలో ఉన్న వారికి సహృదయంతో దాతలు ముం దుకు వచ్చి ఆదుకోవాలని యాజమాన్యాలు సూచించాయి. అందరం కలిసికట్టుగా వరద బాధితులకు సహాయ సహకారాలు అందించి వారిలో మనోధైర్యం నింపాలని పేర్కొన్నారు.



## మానవత్వం చాటుకున్న శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ రమణారెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వాయుగుండం ప్రభావంతో విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వరద నీరు పోటెత్తడంతో విజయవాడలోని పలు ప్రాంతాల్లో సాయం కోసం ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వరద బాధితులకు సాయం అందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఒంగోలులోని శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఎ.వి.రమణారెడ్డి స్పందించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సమక్షంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఏవి రమణారెడ్డి కలిశారు. వరద బాధితుల సహాయార్థం శ్రీసరస్వతి విద్యాసంస్థల తరపున 7 లక్షల విరాళాన్ని మంత్రి నారా లోకేష్‌కి అందించారు. వరద బాధితులకి సాయం అందించేందుకు ముందుకు వచ్చిన ఎవి రమణారెడ్డిని మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అభినందించారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు గణేష్, శంకర్, సీఈఓ ఎన్.వి.సురేష్ పాల్గొన్నారు.



## పోతుల సునీతను టిడిపిలో చేర్చుకోవద్దు

### నిరసన తెలుపుతున్న కూటమి నాయకులు

చీరాల, మేజర్‌న్యూస్: జిల్లాలోని చీరాలలో టీడీపీ నేతలు ఆందోళన చేపట్టారు. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ పోతుల సునీతను టీడీపీలోకి చేర్చుకోవద్దంటూ టిడిపి జనసేన బిజెపి నాయకులు రోడ్డుపై బయటాయించి నిరసన వ్యక్తం చేశారు. గడియార స్తంభం సెంటర్లో సునీత ఫ్లెక్సీలను కూటమి నేతలు మంటలలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెన్నుపోటు ద్రోహి సునీత గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు పెట్టిన రాజకీయ బిక్షతో హెూదాను అనుభవించిన సునీత వెన్నుపోటు రాజకీయం చేసిందని అన్నారు. టిడిపి కష్టకాలంలో చీరాల ప్రజలకు అండగా ఉండాల్సిన సునీత రాజకీయ లబ్ధి,స్వార్థ ప్రయోజనాలకోసం వైసీపీలో ఊసరవెల్లి రాజకీయం చేసిందన్నారు. ఇప్పుడు వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో తిరిగి టీడీపీ,కూటమి పార్టీల్లోకి చేరెందుకు సిద్ధమవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నీ విషయాలను గమనించి పోతుల సునీతను కూటమి ప్రభుత్వానికి దూరంగా ఉంచాలాన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను, కౌతరపు జనార్ధన్, దేటా నాగేశ్వరరావు, మామిడాల శ్రీనివాసరావు, గుడూరి శివరామ ప్రసాద్, తేజ, ఉసురుపాటి సురేష్, కొమ్మనబోయిన రజిని, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వరద బాధితులకు 36వేలు భోజనం ప్యాకెట్లు

సంతనూగులపాడు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మితో కూడిన రెవెన్యూ బృందం ఒంగోలులో ప్రత్యేక బస్సు ద్వారా 36 వేల భోజనం ప్యాకెట్లను తరలించారు. విజయవాడలోని రాజరాజేశ్వరి పేట బాధితులకు సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం ఇబ్బంది జూనియర్ అసిస్టెంట్ సుధీర్, వీఆర్వోలు శ్రీనివాసరావు, మౌలాలిలు భోజనం ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు.

# వరద ముంపు ప్రాంతాల సహాయక చర్యల్లో ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: విజయవాడలోని 41వ డివిజన్ వరద ముంపు ప్రాంతాల్లో మంగళవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పర్యటించి సహాయ చర్యలు చేపట్టారు. వరద ముంపు ప్రాంతాల్లోని ప్రజలను కలిసి ఆహారం, మంచినీరు, వైద్య సహాయం అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. నీళ్ల సమస్య ఉండడంతో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయించారు.

అలాగే వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ఆహారం, మంచినీటి ప్యాకెట్లు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా కల్పించారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు 5 వేల మందికి సరిపడా ఆహార పొట్లాలు తయారు చేపించి ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించారు.

## వరద బాధితులకు శ్రీ ప్రతిభ యాజమాన్యం దాతృత్వం

### బస్సులలో 2వేల పులిహోర ప్యాకెట్లు తరలింపు




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో భారీ వర్షాలు కారణంగా వరద నీటిలో చిక్కుకుపోయిన బాధితులకు ఆహారం అందించేందుకు శ్రీ ప్రతిభ, శ్రీగురుదత్త విద్యాసంస్థల వారు యాజమాన్యం నడుము కట్టింది. అందులో భాగంగా 2 వేల పులిహోర ప్యాకెట్లను ప్యాకింగ్ చేయించి బస్సుల ద్వారా ప్రకాశం జిల్లా డీఈఓ కార్యాలయానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ, శ్రీగురుదత్త విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరదలలో చిక్కుక్కున్న ప్రజలను చూసి మనసు కలిచివేసింది అన్నారు. వెంటనే ఏదైనా సహాయం చేయాలని నిర్ణయం తీసుకుని వెంటనే ఆహార అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2వేల పులిహోర ప్యాకెట్లును తయారు చేయించడమే కాకుండా బస్సులలో ప్రకాశం జిల్లా డీఈఓ కార్యాలయానికి చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో శ్రీ ప్రతిభ మరియు శ్రీగురు దత్త విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సీఈవో జయప్రకాష్ నారా యణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

కనిగిరి, మేజర్‌న్యూస్: స్వర్గీయ ఆర్ఎంపి డా.ఖాజావలి (బాషా)ఎన్జీఓ నేత షేక్ అబ్దుల్ బషీర్, కె.ప్రేమ్ కుమార్ వర్ధంతిల సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి సహకారంతో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 4 సంవత్సరాలుగా షేక్ ఖాజావలి కుమారుడు షేక్ ఖాజా హుస్సేన్ రాజకీ యాలకతీతంగా నిరంతరం సేవా కార్య క్రమాలు కొనసాగిస్తున్నారన్నారని అన్నారు. గ్రామీణ పేదలకు కార్పొరేట్ వైద్య సేవలం దించే లక్ష్యంగా చూపుతున్న ఔదార్యం మరువలేనిదని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్యం తలంపుతో మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి, పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో షేక్ ఖాజా హుస్సేన్, మస్తాన్ షరీఫ్, ఖాజావలి, సమీర్, తన్వీర్, హబీబ్, షరీపుద్దీన్, షాహిద్, సుమ్మెర్, సుమన్ అక్బర్, రాజ్ కుమార్, డాక్టర్ నాయక్ రసూల్, మదర్ సేవ సమితి అధ్యక్షులు ఎస్ఎన్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, ఖాజా హుస్సేన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విఆర్ఓలు ఈకెవైసి పూర్తి చేయాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలానికి నిర్దేశించిన కౌలురైతుల కార్డుల మంజూరు మరియు ఈ - పంట నమోదుకు చెందిన ఈకెవైసి, రీ సర్వే జరిగిన గ్రామాలలోని భూమి వివరా లు నమొదును సత్వరమే పూర్తి చేయాలని మండల తహశీల్దార్ పి.సింగారావు, మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు తెలిపారు. మండలంలో కౌలు రైతుల కార్డులను 923 మంజూరు చేశారని, ఇంక మిగిలిన 10 శాతం పూర్తి చేయాలి, ఖరీఫ్ పంట నమూదు చేయుచున్న వి.వి.ఎలు రికార్డులను పరిశీలించి, విఆర్ఓలు కలిసి, రైతులు ఈకెవైసి పూర్తి చేయాలి, రీ సర్వే గ్రామాల సర్వే నంబర్లు, రైతువారిగా విభజించి పంట నమోదుకు వీలయ్యేలా చూడాలని, ఏఓ తెలిపారు.



## వర్షాలకు పంట నష్టం అంచనా వేయాలి

### ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని సెరికల్చర్, హార్టీకల్చర్, అగ్రికల్చర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో నమోదైన వర్షపాతం, వర్షాలు, వరదల ఉధృతి వలన నష్టపోయిన పంటల వివరాలు సేకరించి, రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిచాలని, రైతాంగానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను క్షేత్రస్థాయిలో తెలియచేయాలన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్న ఎన్డీయే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడిఏ బాలాజీ నాయక్, సిరికల్చర్ టీపీవో పాండు రంగారెడ్డి, హార్టికల్చర్ హెచ్ఓలు శ్వేతా, విష్ణు ప్రియ, రెవిన్యూ ఏఎస్ఓ మున్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ముంపు గ్రామాలను పరిశీలించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: భారీ వర్షాల కారణంగా విజయవాడలో ముంపుకు గురైన పలు గ్రామాలను చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పడవ సాయంతో స్వయంగా బాధితులను వద్దకు వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలో ముంపుకు గురై వరద నీటీతో అల్లాడుతున్న గొల్లపూడి, భవానిపురం, పలు ప్రాంతాలను ఆయన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డితో కలసి పర్యటిచడం జరిగింది. ఈ నేపద్యంలో చీరాల వాడరేవు నుండి 5 పడవలను వరద బాధితుల అవసరార్థం విజయవాడ తరలించారు. అక్కడ గ్రామాలలో పర్యటించిన ఆయన బాధితులకు అల్పాహారం, త్రాగు నీటిని వారికీ అందజేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రెండోరోజు 40 వేల భోజన ప్యాకెట్లు సరఫరా

## సహకారం అందించిన పొదుపు మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు

అద్దంకి, మేజర్‌న్యూస్: విజయవాడ వరదల్లో చిక్కుకున్న బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉదారత ప్రదర్శించారు. రెండురోజులుగా అద్దంకి కేంద్రంగా భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్ ఒకనంచిలో ఉంచి ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారు.సోమవారం చిలకలూరిపేట, అద్దంకి లో 30 వేల మందికి భోజనం తయారు చేయించి తరలించారు. మంగళవారం మాత్రం పూర్తిగా అద్దంకి నుంచే 40 వేల మంది అన్నార్తులకు భోజనం ప్యాకెట్లు తయారు చేయించి ప్రత్యేక వాహనాలలో తరలిస్తున్నారు. విజయవాడ నుంచి అద్దంకి లోని భోజనం తయారు చేసే కేంద్రం వరకు ప్రత్యేక వాహనాలు సోమ, మంగళ వారాలలో తిరుగుతూనే ఉన్నాయి. తెదేపా నేతల స్వీయపర్యవేక్షణలో భోజనాలను రుచికరంగా, పరిశుభ్రంగా తయారు చేయిస్తున్నారు. వండిన భోజనాన్ని డబ్బాల్లోకి చేర్చుతూ వాటిని ప్రత్యేక గోతాల్లో వాహనాలకు ఎక్కించగా తెదేపా నేతలు జెండా ఊపి ప్రారంభించారు. సంపూర్ణ సహకారం అందిస్తున్న పొదుపు మహిళలు,అంగన్వాడి కార్యకర్తలు. అద్దంకిలోని కామేపల్లి కళ్యాణమండపం వద్ద జరుగుతున్న భోజనాల తయారీకి పొదుపు మహిళలు సహకారం అందిస్తున్నారు. పట్టణ పేదరిక నిర్మూలనాసంస్థ(మెప్మా), మండల వెలుగు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఇందులో భాగస్వాములయ్యారు. సుమారు 400 మంది మహిళలు భోజనం తయారీలో పాల్గొన్నారు. సామాజిక బాధ్యతగా తాము స్వచ్ఛందంగా సహకారం అందించినట్లు ఆయా మహిళలు తెలిపారు.







## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం రాత్రి మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో పవన్ కళ్యాణ్ అభిమానులు,టిడిపి కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పవన్ కళ్యాణ్ ఫ్లెక్సిబొమ్మకు పాలాభిషేకం చేసి అనంతరం తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు.అనంతరం గొప్పఅన్నదాన కార్యక్రమం ప్రారంభించి పలువురికి భోజనం వడ్డించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ సినీరంగంలో విభిన్నపాత్రలతో ప్రజల అభిమానాన్ని పొంది రాణించడమే కాకుండా రాజకీయ రంగంలో జనసేన పార్టీని స్థాపించి రాష్ట్రప్రజలకు అండగా నిలబడి ఆర్థికచేయూత నిచ్చి బెదిరింపులకు భయపడకుండా ప్రజాసమస్యలను పరిష్కరించడానికి పోరాటంచేసిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైని కులు, మెగా కుటుంబం అభిమానులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రయాణికుల ప్రాణాలు మీ చేతిలోనే ఉంటాయని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జివి చౌదరి ఆటో డ్రైవర్లకు సూచించారు. మంగళవారం మండల కేంద్రం నాలుగు కూడలిలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జివి చౌదరి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, పరిమితికి మించి ఆటో ఎక్కించుకోరాదని, డ్రైవర్లు యూనిఫామ్ కచ్చితంగా వేసుకోవాలని సూచించారు. రోడ్లపై ఆటోలను ఇష్టానుసారంగా నిలుపరాదని, ప్రయాణికుల కోసం రోడ్డు పక్కకు ఆటోను తీసుకెళ్లాలన్నారు. అన్ని నియమాలు తెలిసినా కొందరు ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే వ్యవహార శైలి మార్చుకొని ట్రాఫిక్‌కు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ జివి చౌదరి హెచ్చరించారు.

## వరద బాధితులకు బాసటగా కావూరి గోపి



మార్టూరు, మేజర్‌న్యూస్: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విజయవాడ నగరం జల మయం అయింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఆహారం లేక అలమటిస్తున్నారు. మానవత్వం ఉన్న స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం సహాయక బృందాలు ముమ్మరంగా నగరం మొత్తం సంచరించి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. దీనిలో భాగంగానే తెలుగు యువత యువ నాయకులు కావూరి గోపి వారి బృందం మానవత్వం చాటుకున్నారు. ఆహార పొట్లాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందించి వారిని ఆదుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక మండపాలకి సింగిల్ విండో విధానంలో అనుమతులు పొందాలి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలో రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో బజారులలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే, నిమజ్జనంకు పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య ప్రజలకు ఒక ప్రకటనలో తెలియజేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర ఎన్ఓసి పత్రం తీసుకోవలసి ఉండేదని దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులు బాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినదని యర్రగొండ పాలెం మండలంలో ఎవరు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్న సింగిల్ విండో క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం 7995095800 నెంబర్‌కు వాట్సప్తో హాయ్ అని మెసేజ్ పంపితే సింగిల్ విండో క్లియరెన్స్ కోసం విధివిధానాలను వారు మీకు పంపుతారని ఎస్సై చౌడయ్య తెలిపారు.



## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలను సందర్శించిన ఉన్నతాధికారులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళవారం మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలను గుంటూరు లాంలోని ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ ఏ.వి.రమణ(డీన్ ఆఫ్ పిజి స్టడీస్) డాక్టర్ పి.మునిరత్నం(టెక్నికల్ సెక్రెటరీ వైస్ ఛాన్సిలర్) డాక్టర్ పి.అనిల్ కుమార్(సెక్రటరీ ప్రాజెక్ట్స్ వైస్ ఛాన్సిలర్) సందర్శించారు. ఈసందర్భంగా వ్యవసాయ కళాశాలలోని తరగతిగదులు, వసతిగదులు, కంప్యూటర్ ల్యాబ్స్, పంటభూములు, క్రీడావసతులు, డిపార్ట్మెంట్ ల్యాబ్స్, విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలికవసతులు, పంటల సాగువివరాలు పరిశీలించారు. అనంతరం 2024-25 సంవత్సరానికి సంబంధించి సలహాలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, డాక్టర్ రామస్వామి, అధ్యాపకులు, విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నిదానాలలో కెల్లా విద్యాదానం మిన్న

### - ఎంపీడీవో నరసయ్య




కొమరోలు, మేజర్‌న్యూస్: అన్ని దానాలలో కెల్లా విద్యా దానం మిన్నయైనదని ఎంపీడీవో డి.నరసయ్య మంగళవారం చింతలపల్లి గ్రామపంచాయతీ కనిపల్లి గ్రామంలో లీగల్ లిటరసీ ఇండియా చెన్నై సహకారంతో షాలోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వయోజన విద్యా కేంద్రాల ప్రారంభం కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బిజం చిన్న నరసయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని నిర్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ద్వారా మండలంలో సుమారు 15 కేంద్రాలను ఏర్పాటు చేసి 15 మంది వాలంటీర్లు, ముగ్గురు పిఓలు, వారి ద్వారా 18 సంవత్సరాల పైబడిన వయోజనులకు విద్యనందించడానికి ప్రతి కేంద్రానికి ఒక బ్లాక్ బోర్డు, వాచకాలు, కథల పుస్తకాలు, పలకలు, నోటుబుక్స్, ఎల్ఇడి లైట్లు పంపిణీ చేసి అక్కడ వయోజన విద్య కేంద్రానికి వచ్చిన వయోజనులకు అవి అందజేసి, తద్వారా వారికి అక్షరాశులను చేయడమే లక్ష్యంగా తమ సంస్థ లీగల్ లిటరసీ ఇండియా చెన్నై ద్వారా పనిచేస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం కేంద్రాలను క్వొత్తి వెలిగించి స్థానిక మాజీ సర్పంచ్ జనార్దన్ నాయుడు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో డి.నరసయ్య మాట్లాడుతూ విద్య లేకపోతే సమాజంలో మనము ఎందుకు పనికిరాని వాళ్ళగా తయారవుతామని, కావున విద్య నేర్చుకోలేని పరిస్థితుల్లో వయోజనులుగా ఉంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారిని అక్షరాస్యులు చేయటం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. అన్ని దానాలలో కెల్లా విద్యా దానం గొప్పదన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, బిజ్జం పెద్ద నరసింహులు, వయోజన విద్య నిర్వాహకులు మరియదాసు, చిన్న నరసింహులు ,అంగన్వాడీ కార్యకర్త దీవెనమ్మ, పాల్ రాజ్, రమేష్, శ్యాంసన్, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలు విడుదలతో వరి సాగుకు సిద్ధం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ జలాశయం నుండి నీరు ఈనెల 1వ తేదీన నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ పరిధిలోని త్రిపురాంతకం మండలంలో సాగర్ కాలువ ఆయకట్టు పరిధిలోని రైతాంగం అంతా వరినాట్లు వేసుకునేందుకు ట్రాక్టర్లతో సేద్యం చేస్తూ సమాయత్తమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోరి సకాలంలో నీరు విడుదల చేయడం వల్ల రైతులంతా సంతోషంగా భూములు దుక్కులు దున్ని వరి సాగు కోసం ఎంతో ఆసక్తిగా భూములు నాట్లు వేసుకునేందుకు సిద్ధం చేసుకున్నారు ఈ క్రమంలో ఈ ప్రాంత రైతులకు ప్రధానమైన పంట వరి. రైతులు తమ కోసం తిండి గింజలు పండించడమే కాకుండా ప్రజలందరికీ నాణ్యమైన వరి వంగడాలను తెచ్చి సాగు చేసి అందరికీ అందుబాటులో గల ధరలకు ధాన్యం అమ్మి జీవనం చేస్తుంటారు. ఈ రాష్ట్ర ప్రజలు ఎంత కృషి చేశారో అధికార పార్టీ జిల్లా శాసనసభ్యులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతులకు సేవ చేస్తే ఎంత మేలు జరుగుతుందో తెలుసుకోవాలని ధన్యవాదాలతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతుల కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా మంచి గుర్తింపు పొందే అవకాశం ఉందని త్రిపురాంతకం మండల ప్రజలంతా ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అన్న క్యాంటీన్‌కు రూ.30 వేలు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని పట్టణానికి చెందిన సిరి రెస్టారెంట్ యజమానులు మారుడి రవి కుమార్ రెడ్డి, బాలిరెడ్డి, సంపత్ గార్మెంట్స్ యజమాని జిల్లెల సంపత్ కుమార్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి అన్న క్యాంటీన్‌కు రూ.30వేలు విరాళం చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరాళాలు ఇచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖాదర్ వలి, కమతం శ్రీను పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్ల వైద్య సేవలు అమూల్యమైనవి

అద్దంకి, మేజర్ న్యూస్: గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఇంటింటికి మెరుగైన వైద్య సేవ అందించడంలో, హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలన కు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు క్షేత్రస్థాయిలో మురుగైన వైద్య సేవలు అందించడంలో ఆశ వర్కర్స్ వైద్య సేవలు చాలా విలువైనవినీ, అమూల్యమైనవి అని అద్దంకి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఎం పి హెచ్ ఈ ఓ నాగేశ్వరావు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా వైద్యారోగ్య శాఖ బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల కార్యక్రమమును హెల్ప్ టి ఐ అద్దంకి అవుట్ ఇచ్ వర్కర్ శ్రావణి అధ్యక్షతన అద్దంకి లోని గీతా మందిరంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.పీ హెచ్. ఈ. ఓ, నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల యొక్క వైద్య సేవలు చాలా విలువైనవని, సీజనల్ వ్యాధులు సంక్రమించినప్పుడు వారు క్షేత్రస్థాయిలో వ్యాధిగ్రస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో వైద్య సేవలు మందుల అందిస్తుంటారని వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రజలకు శుభ్రత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రజలు వ్యాధులు గురి కాకుండా అప్రమత్తం చూస్తూ ఉంటారని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో వ్యాధిగ్రస్తులకు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించుటకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు రూపొందించిన టోల్ ఫ్రీ1097 నంబర్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న



ఏఆర్టినుండి మందులు ఐసిటిసి సెంటర్స్ గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టి ఐ అద్దంకి మండల ఔట్రిచ్ వర్కర్ మల్లేశ్వరి, కరుణ హెల్త్ సూపర్వైజర్ అబ్దుల్ సత్తార్, పి ఈ లు పార్వతి, శివ పార్వతి, మల్లేశ్వరి , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ సభ్యులు వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు, మేజర్న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య ఆశ్రమంలో గుంటుపల్లి గ్రామ వాస్తవ్యులు నరిశెట్టి అభినవ్ పుట్టినరోజు సందర్భంగా తండ్రి నరిశెట్టి బ్రహ్మయ్య, తల్లి భక్తవత్సల, సిస్టర్ నరిశెట్టి పల్లవి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, కార్యదర్శి మాదాల సాంబశివరావు, రోటరీ మాజీ అధ్యక్షులు కొర్రపాటి కాజారావు, రావి అంకమ్మ చౌదరి, జాష్టి సాంబశివరావు, డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

బల్లికురవ,మేజర్న్యూస్: మండలంలోని కొమ్మినేని వారిపాలెం గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్సై జీవి చౌదరి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం దాడి చేశారు.ఈ సందర్భంగా పేకాట అడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.7,040 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

పామూరు, మేజర్న్యూస్: గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు. మంగళవారం మండలంలోని దూబగుంట పంచాయితీలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మహెూత్సవాల కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కె.భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఆదాంబి, నాగార్జున వెంకటసుబ్బయ్య, ఎం.నారాయణమ్మ సుభాషిణి, జ్యోతి, కె.సుమలత, టి.అమల, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## పంటలకు ఈ-క్రాప్ చేసుకోవాలి

వెలిగండ్ల, మేజర్న్యూస్: మండల పరిధిలోని గోకులం గన్నవరం పంచాయతీల్లో వ్యవసాయ అధికారి రంగస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది, సజ్జ, వరి చేసిన వారు ఈ క్రాప్ చేసుకోవాలని వారు తెలిపారు. ఈ క్రాప్ట్ చేయనందున పంటకు ఇన్సూరెన్స్ గాని పంట నష్టం కానీ రాదని ఆయన అన్నారు. కనుక ప్రతి ఒక్క రైతు తమ పొలంలో వేసిన పైర్లను ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు, ఏఈఓ అసిరుద్దీన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మండలంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా మండలంలోని నలుగురు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారిలో యన్.వెంకట రామయ్య (కె.వి.నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,శీలంవారిపల్లె) సిహెచ్ సునీతాదేవి(యంపీయుపి పాఠశాల, కోవిలంపాడు) ఇ.సరోజనమ్మ (ప్రాథమిక పాఠశాల, దర్శిగుంట్ల), జి.రత్తమ్మ(ప్రాథమిక పాఠశాల, డిజిపేట)ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అభినందనలు తెలిపారు.



## వావిలేటిపాడులో పారిశుధ్య పనులు ప్రారంభం



జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని వావిలేటి పాడు గ్రామంలో మంగళవారం పారిశుద్ధ కార్యక్రమాలు పనులు చేపట్టినట్టు ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టినట్టు వారు తెలిపారు అయితే గత రెండు రోజుల నుంచి కురిసిన వర్షాలకు కొత్త నీరు చేరడంతో వాటి ద్వారా రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రస్తుతం జలుబు, జ్వరం, దగ్గు, గొంతు నొప్పి ఇటువంటి లక్షణాలు ఉన్న ఎడల వెంటనే ఎంబిబిఎస్ వైద్య అధికారి సంప్రదించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ తెలిపారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఇప్పటికే గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. తాగునీరు కోలినేషన్ తప్పనిసరిగా చేపట్టాలన్నారు ప్రధానంగా ప్రతి 15 రోజులు ఒకసారి రక్షిత మంచినీటి ట్యాంకును బీజింగ్ పౌడర్ వేసి కోలినేషన్ చేయించుకోవాలన్నారు కాచి చల్లార్చి నీటిని తాగితే వాటి ద్వారా వైరస్ జ్వరాలు రాకుండా పోతాయి అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరే వేరే డబ్బాలో వేసి వాటిని వర్మీ కంపోస్ట్ విధానం గురించి వివరించడం జరిగింది అన్నారు. ములుగు నిలువ ఉన్నచోట తప్పనిసరిగా బీజింగ్ పౌడర్ చెల్లించాలని అప్పుడే వ్యాధులు దుర్వాసన రాకుండా పోతాయి అన్నారు. ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టినట్టు మిగిలినవి గ్రామంలోని పలు వీధులలో చేపడతామని ఎంపీడీవో ఆదేశం మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్టు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య తెలిపారు.

## వరద బాధితుల సహాయక చర్యల్లో కోటపాటి జనార్దన్ రావు



పామూరు, మేజర్న్యూస్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విజయవాడ పరిసర వరద ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన రావు సహాయక చర్యల కార్యక్రమంలో పాల్గొన్నారు. సహాయక చర్యల్లో భాగంగా మంగళవారం గొల్లపూడి సచివాలయం పరిధిలో అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. ముంపు బాధితులకు ఆహార ఏర్పాట్లపై ఆహార సరఫరా పై అధికారులతో సమీక్షించి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.



## ఆహారం ప్యాకెట్లు పంపిణీలో కాకొల్లు, దారపనేని

పామూరు, మేజర్న్యూస్: తుఫాను ప్రభావంతో విజయవాడలో ఎందరో శరణార్థులు ఆహారానికి నోచుకోని తరుణంలో మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మూడవ రోజు మంగళవారం శరణార్థులకు డిజిపి ద్వారకా తిరుమలరావు, డిపిటియు దానం, ఆర్టీసీ రమేష్ ఆదేశాలతో భోజనం ప్యాకెట్లు కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయవాడను ముంచెత్తిన తుఫాను ప్రభావంతో ఎంతోమంది శరణార్థులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేసే కార్యక్రమం ద్వారా తమ వంతు ఔన్నత్యాన్ని చాటుకున్నామని తెలిపారు. మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్ర శేఖర్, చెరుకూరి శీను, డాక్టర్ వీరేంద్ర చౌదరి, యలమంచిలి నాని, దుగ్గినేని వెంకట్ పాల్గొన్నారు.



## ఆశ వర్కర్ల ఒప్పంద జీవోలు వెంటనే విడుదల చేయాలి

వెలిగండ్ల, మేజర్న్యూస్: ఆశ వర్కర్స్‌కు వేతనాలు పెంచాలని, 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపీ ఆశా వర్కర్ సీనియర్ సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలు, సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఆశా డే కార్యక్రమం జరిగిన సందర్భంగా జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య మంగళవారం వెలిగండ్ల, నాగిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోపాల్గొని మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఆశా వర్కర్లకు విడుదల చేయవలసిన ఒప్పంద జీవోలు తాత్కాలికంగా నిలుపుదల చేసినవి వెంటనే విడుదల చేయాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన ఆశల రిటైర్మెంట్‌ను జీవోలు విడుదల అయ్యే వరకు ఆపాలని, రికార్డులు వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్స్‌తో వెలిగండ్ల, నాగిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ కోటిలింగం, ఎంపీ హెచ్ ఈ ఓరంగాచారికి వినత పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే.లక్ష్మి, ఎం.రాణి, కె.ఎస్తేరమ్మ, కాకర్ల ధనలక్ష్మి, బాలఅంకమ్మ, కరుణ రాణి, హుస్సేన్ బి, బీబి, వై.జయ కుమారి, వాణి, సలోమి, రత్తమ్మ, కుమారి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సహృదయంతో వరద బాధితులను ఆదుకోవాలి

**ఒంగోలు నుంచి 30 వేల మందికి పులిహోర ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు**

**లారీలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సహృదయంతో దాతలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. విజయవాడ నందు కురుస్తున్న భారీ వరదలు కారణంగా ఇబ్బంది పడుతున్న విజయవాడ ప్రజలు కోసం ఒంగోలు నుండి 30 వేల మందికి పులిహోర, 20 వేల వాటర్ బాటిల్స్, 15 వేల బిస్కెట్ పాకెట్స్‌లను 3 లారీల్లలో తరలించారు. ఆ లారీలను ఎమ్మెల్యే దామచర్ల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ ఎత్తున సంభవించిన వరదలతో ముంపు బాధితులు పడుతున్న ఇబ్బందులను చూసి చాలా బాధ కలిగిందన్నారు. వరద బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు తనను ఎంతో బాధకు గురి చేశాయని, బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సాయంలో తన వంతుగా భాగస్వామి అయ్యేందుకు ఈ సహాయం చేయడం జరుగుతుందన్నారు. వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో పాలు



పంచుకునేందుకు ఈ మేరకు సహాయం చేయుటకు నేను ముందుకు రావడం జరిగిందన్నారు. ఇలాంటి విపత్తు సమయంలో అందరూ ముందుకొచ్చి సహాయం చేయాలని దామచర్ల కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, నగర పార్టీ నాయకులు, మహిళా నాయకులు, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి

**దాతల సహకారంతో విజయవాడకు 1.20 లక్షల ఆహార ప్యాకెట్లు తరలింపు**

**ఆహార ప్యాకింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా నుండి విజయవాడకు మంగళవారం సుమారు ఒక లక్షా 20 వేల ఆహార ప్యాకెట్లు దాతల సహకారంతో పంపించేందుకు జిల్లా యంత్రాంగం అన్నీ చర్యలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే ఏ 1 కన్వెన్షన్ సెంటర్, బచ్చుల బాలయ్య కళ్యాణ మండపంలో ఆహార పాకెట్స్‌ను సిద్ధం చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మంగళవారం ఉదయం పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ ఏ 1 కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించి విజయవాడకు పంపుటకు సిద్ధం చేస్తున్న ఆహార పాకెట్స్‌ను పరిశీలించి ఆహారంను స్వయంగా తిని చూశారు. సకాలంలో వరద బాధితులకు ఆహార పాకెట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విజయవాడకు తరలించే ఆహారాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైల్వే స్టేషన్ రోడ్డులో గల బచ్చుల



బాలయ్య కళ్యాణ మండపం సందర్శించి విజయవాడకు పంపుటకు సిద్ధం చేస్తున్న ఆహార పాకెట్స్‌ను పరిశీలించి ఆహారంను తిని చూశారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి వసుంధర, డిటీసీ సుశీల, చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం డిడి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు.. అండగా ప్రభుత్వం



**మొదటి పేజీ తరువాయి** పూడ్చాలన్నారు. లంక గ్రామాలలో విద్యుత్ పునరుద్ధరణకు సిపిడిసిఎల్, ఎస్పీడీసీఎల్ నుంచి 1000 మంది లైన్మెన్లను పంపుతామన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. లంక గ్రామాల కొరకు 1000 సోలార్ ల్యాంప్ లు ఇస్తామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయన్నారు. బోట్లు ప్రయాణిస్తున్నందున విద్యుత్ నిలిపివేసి జనరేటర్ల ద్వారా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. బోట్లలో వెళ్లే వారికి తప్పనిసరిగా



లైఫ్ జాకెట్లు ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే కొరకు ప్రకాశం జిల్లా నుంచి అధికారులను పంపుతామన్నారు.

ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ప్రమాదం పొంచి ఉందని గుర్తించి అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో మరో 48 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటివరకు అధికారుల టీం వర్క్ చాలా బాగుందని, ఎంతో బాధ్యతతో పనిచేశారని మంత్రి అభినందించారు. ముఖ్యంగా లంక గ్రామాలలోని ప్రజలకు తాగునీరు, వైద్యం, భోజనం సకాలంలో అందించాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేగంగా చేపట్టాలన్నారు. 24 వేల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందించడం



సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. ఇతర జిల్లాల నుంచి అవసరమైన అధికారులను నియమిస్తామన్నారు. ఇప్పటికే నలుగురు ఉప కలెక్టర్లను నియమించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా రెవెన్యూ, పోలీసులు 24 గంటల పాటు పనిచేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు. మరో రెండు రోజులు అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. ముఖ్యంగా కరకట్టకు అనధికారికంగా 65 పైపులైన్లు కొందరు వేయడంతో ఆ ప్రాంతంలో కరకట్ట బలహీన పడిందన్నారు వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

కృష్ణానది వరద ఉధృతి 8.64 లక్షల క్యూసెక్కులకు తగ్గడంతో ప్రమాదం కొంతమేరకు తగ్గినట్లేనని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. వరద తగ్గిన తర్వాత లంక గ్రామాలలో పేర్కొన్న బురద, చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. చరిత్రలో ఎన్నడు లేనంతగా కృష్ణానది వరద ప్రవాహం 11.50 లక్షల క్యూసెక్కులకు చేరడంతో 24 హ్యాబిటేషన్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. అందులో 24 వేలమంది లంక గ్రామాలలోనే ఉండిపోయారని తెలిపారు. ఆ గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా జనరేటర్లు ఏర్పాటు చేసి 750 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. వారికి ఆహార పదార్థాలు అందించడానికి 40 మర బోట్లు నడుపుతున్నామని, 200 లైఫ్ జాకెట్లు కొనుగోలు చేసే సిద్ధంగా ఉంచామన్నారు. 65 మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. కరకట్టలు నాలుగు చోట్ల బలహీనపడి లీక్ అవుతున్నప్పటికీ అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో యుద్ధ ప్రాతిపదికన నివారించగలిగామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకి మూడు పర్యాయాలు బాపట్ల జిల్లా పరిస్థితులపై ఫోన్‌లో మాట్లాడుతున్నారని చెప్పారు. అధికారుల పనితీరుపై సీఎం ప్రశంసించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కూడా ఫోన్లో మాట్లాడి అధికారుల పనితీరును అభినందించారన్నారు.

లంక గ్రామాలలోని ప్రజల సహాయ చర్యల కొరకు అధికారులు ఛాలెంజ్ గా పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. నిత్యవసర సరుకులు, వైద్యం సకాలంలో అందించేలా చూడాలన్నారు. ఇప్పటివరకు అధికారులు ఎంతో బాగా పనిచేశారని ప్రశంసించారు. సహాయక చర్యలపై పర్యవేక్షణ, చిత్తశుద్ధితో అధికారులు పనిచేస్తే విపత్తు నుంచి పూర్తిగా బయటపడతామని తెలిపారు.

వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధం కావాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. గతంలోకంటే వరద చాలా అధికంగా రావడంతో లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. వరద తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తులో అధికారులు అవిశ్రాంతంగా పనిచేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. ప్రజలకు సహాయం అందించడంలో అధికారులు వెనుకాడరాదన్నారు.

ధికారికంగా ప్రకటించే వరకు లంక గ్రామాలలోని ప్రజలు ఎలాంటి రాకపోకలు సాగించరాదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం సమర్థంగా పనిచేస్తుందన్నారు. పోలీసులు నిరంతరాయంగా గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. అధికారికంగా ప్రకటన విడుదల చేసే వరకు ప్రజలు అటు ఇటు తిరగటానికి వీలులేదని పోలీసులకు ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, తదితరులు ఉన్నారు.

# వరద బాధితుల్లో మనోధైర్యం నింపాలి

**మొదటి పేజీ తరువాయి** తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో విజయవాడలో ముంపులో ఉన్న ప్రతిఒక్కరికీ ఆహారం, నీళ్లు, పాలు, ఔషధాలతో పాటు ఇతర సౌకర్యాలు ఎక్కడా లోటు లేకుండా కల్పిస్తామన్నారు. డివిజన్ల వారీగా పడవలు, ట్రాక్టర్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు, పాలు, ఔషధాలు సరఫరా చేస్తున్నామన్నారు. ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతుంటే వారి కోసం ప్రత్యేకంగా



బోటు ఏర్పాటు చేసి ఆస్పత్రికి తరలిస్తున్నామని చెప్పారు. ఆ విధంగా 24 గంటల్లోపు విజయవాడలో సాధారణ స్థితి నెలకొనే వరకు అధికార యంత్రాంగం మొత్తం బాధితుల పక్షాన, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, స్థానిక టీడీపీ ఇంచార్జి బేగ్, భవానీపురం మాజీ కార్పొరేటర్ యెదుపాటి రామయ్య, టీవీ శ్రీరామ్ మూర్తి, కొఠారి నాగేశ్వరావు, సింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, మేడికొండ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి ఆపన్నహస్తం

**మొదటి పేజీ తరువాయి** సాయంత్రానికి విజయవాడ పంపాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఏలూరి ఫోన్ కాల్‌తో ఆయన సైన్యం కార్య రంగంలోకి దిగింది. ఎమ్మెల్యే ఏలూరి పిలుపు మేరకు టిడిపి నాయకులు,



అనుచరులు మార్టూరు ఎన్నారై టీడీపీ నాయకులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే ఏలూరి పంపించిన ప్రత్యేక వాహనాల్లో లోడ్ చేసి మంగళవారం సాయంకాలం కి విజయవాడ తరలించే విధంగా ఏర్పాటు చేశారు. తాను ఇంచార్జిగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకూడదని అన్ని తానై వ్యవహరిస్తూ బాధితులకు అండగా నిలుస్తూ వారి మన్ననలు పొందారు. సహజంగా సేవా తత్పరుడైన ఎమ్మెల్యే ఏలూరిని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని బాధితులు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే ఎమ్మెల్యే ఏలూరి పిలుపుతో పలువురు నేతలు వరద బాధితులకు ఆహారం, మంచినీళ్ళు అందించేలా చర్యలు చేపట్టారు.



## చెన్నైలో జనసేనాని జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జనసేనాని, ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలానికి చెందిన చెన్నైలో నివాసముంటున్న పలువురు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు రాజకీయ రంగంలో కొత్త ఒరవడిని తీసుకువచ్చి గతంలో ఎవరూ సాధించని విధంగా జనసేన తరపున పోటీచేసిన అన్నిస్థానాల్లో అందరూ అభ్యర్థులను గెలిపించిన మహానాయకుడు పవన్ కళ్యాణ్ అని అదేవిధంగా రాజకీయ చతురతతో రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి పవన్ కళ్యాణ్ కృషి కారణమని తెలిపి రానున్న రోజుల్లో మరింతగా ప్రజల అభిమానాన్ని పొంది ఉన్నతపదవులు చేపట్టాలని కోరుకుంటూ పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసైనికులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు సీఐ అభినందనలు

దర్శి, మేజర్‌న్యూస్: జాతీయస్థాయిలో క్రీడా పోటీలో ప్రతిభ చూపిన క్రీడాకారులను దర్శి సిఐ రామారావు, ఎస్ఐ మురళి అభినందించారు. దరిశిలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు కుస్తీ పోటీలలో ప్రతిభ చూపారు. రేణిగుంట, తిరుపతిలో జరిగిన 4వ అంతరాష్ట్ర కుస్తీ పోటీలలో గెలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు చదువుతో పాటు సమానంగా ఆటల పట్ల శ్రద్ధ చూపాలనీ, శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జి.యం అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా విజేతల తల్లిదండ్రులను సత్కరించారు. ప్రతిభ చూపిన కె.జయ సాయి హర్ష వర్ధన్ రెడ్డి, పి.రాజేంద్ర సాయి, యస్.హేమంత్‌లను ఆర్ఐ అనిల్, ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ, కో ఆర్డినేటర్ వీరాంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా, డీన్ రామచంద్ర, ప్రైమరీ ఇంచార్జి ప్రభావతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జి షహనాజ్, ఉపాధ్యాయులు అభినందించారు.



## విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన రైతు కైపు వెంకటేశ్వర్ రెడ్డి(65) మంగళవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందడం జరిగింది. ఉదయాన్నే మేత కోసం పొలానికి వెళ్లి మేతకోస్తుండగా విద్యుత్ వైరు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం జరిగింది. వెంటనే తాళ్లూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురావడం జరిగింది అప్పటికే మృతి చెందడంతో శవాన్ని కొత్తపాలెంలోని నివాసానికి తరలించడం జరిగింది. అనుకొని ఘటనతో కొత్తపాలెం గ్రామంలొ విషాధచయలు అలముకున్నాయి విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కొత్తపాలెం గ్రామానికి వచ్చి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేశ్వరరెడ్డి మృతిపట్ల వైఎస్ఆర్సిపి నాయకులు జడ్పిటిసి మారం వెంక రెడ్డి మాజీ ఎంపీపీ పోశం మధుసూదన రెడ్డి తదితర నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలియజేయడం జరిగింది.

# నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

దర్శి, మేజర్‌న్యూస్: పెరిగిన నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఐదర్శి నియోజకవర్గ కార్యదర్శి మాడ పాకుల రమేష్ బాబు కోరారు. మంగళవారం గుజ్జుల సరలాదేవి భవనంలో ఈనెల 1వ తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని కోరుతూ గోడ ప్రతిమలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరచాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రోజురోజుకు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య ప్రజలు ఏం తినేటట్టు కొనేట్టు లేవని వాపోయారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ సరిపడుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచాలని కోరారు లేదంటే సిపిఐపార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ సిపిఐపార్టీ



నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కే.హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, వెంకటేశ్వర్లు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.







# మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఏలూరి లక్ష్మి దేవి ట్రస్ట్ ఆర్థిక సహాయం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ఏలూరి లక్ష్మీ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఇటీవల పెద్దారవీడు మండలంలో కొత్తపల్లి గ్రామంలో నీటి కుంటలో పడి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలైన సంఘటన తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి మంగళవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతి చెందిన అరవిటి ఏడు కొండలు, కొత్తపల్లి శివ ప్రసాద్ ఆచారి, కొత్తపల్లి మన్ను ఆచారిల కుటుంబ సభ్యులకు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఈతకు వెళ్లి చిన్న పిల్లలు మృత్యు వాతకు గురికావడం విషాదకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. మండల టిడిపి సీనియర్ నాయకులు గొట్టం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన పిల్లల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజక వర్గ బిజెపి ఇన్చార్జి పీవి కృష్ణారావు,పెద్దారవీడు, పెద్ద దోర్నాల మండలాల బిజెపి అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమ ఊరేగింపు



దొనకొండ, మేజర్‌న్యూస్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొండారెడ్డిపల్లి దొనకొండ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొండారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు వైభవంగా జరిగింది. శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 26న సోమవారం తర్లుపాడు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో చెన్నకేశవ స్వామి గుడి దగ్గర వేదిక నిర్మించి, కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 9వ రోజు మంగళవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం వేదిక నుండి మొదలైంది. వైఎస్ఆర్ విగ్రహం వరకు, రామాలయం గుడి బజార్ మీదుగా బిసి కాలనీ తిరిగి చెన్నకేశవ ఆలయం స్టేజీ వద్దకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. నేటి ఊరేగింపుతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. రమేష్, ప్రసన్న అనే నవ దంపతులు చివరి వరకు పల్లకీ మొస్తూనే కృష్ణ నామ స్మరణ చేస్తూ ఉండడం అందరినీ ఆకట్టుకుంది. గ్రామస్తులు కృష్ణ పరమాత్మ పల్లకీ సేవ జరుపడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- కొండారెడ్డిపల్లి దొనకొండ ఉత్సవ కమిటీ, అద్యక్షులు, సభ్యులు టి.ఏడుకొండలు, వీరాంజనేయులు, నాగం వెంగయ్య యాదవు (చంటి) ఏ.చెన్నకేశవులు, ఏ.కాశీలక్ష్మి, టి.ఆదిలక్ష్మి, జి.సరస్వతి, జి.సుబ్బమ్మ, బి.సీతమ్మ, పి.సుబ్బారెడ్డి, పి.అనుష పాల్గొన్నారు.



## పేస్‌లో 'మేగ్నెటిక్ ఫీల్డ్స్'పై గెస్ట్ లెక్చర్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజిలో ట్రిపుల్ ఈ చదువుతున్న విద్యార్థులకు 'మేగ్నెటిక్ ఫీల్డ్స్'పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పేస్ కళాశాల పూర్వపు విద్యార్థి ఐ.శ్రావణ్ కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నమస్తే క్రెడిట్, బెంగళూరు హాజరై మాట్లాడుతూ పరిశ్రమల ఉపయోగం, విశేషాలు, అవసరాలు, విశిష్టతలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, ట్రిపుల్ ఈ విభాగాధిపతి బి.నాగరాజు, కోఆర్డినేటర్ బి.విజయ్‌చంద్ర, కోకన్వీనర్ బి.వెంకటేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడ వరదబాధితులకు తాగునీటి కోసం 15 ట్యాంకర్లు



పొదిలి, మేజర్ న్యూస్ :విజయవాడ వరద బాధితులకు తాగునీటి కోసం పొదిలి నగర పంచాయతీ నుంచి 15 ట్యాంకర్లను పంపించటం జరిగిందని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ భూపాల్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం మున్సిపల్ మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు రాష్ట్రములోని 3 డివిజన్ల నుంచి మంచినీటి సరఫరా ట్యాంకర్లను పంపటం జరిగిందన్నారు. మంచినీటి సరఫరా కోసం ట్యాంకర్లను పంపమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పటంతో పొదిలి నగరపంచాయతీ నుండి 15 ట్యాంకర్లను మంగళవారం పంపడమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్.రసూల్ మహమ్మద్,మండల,పట్టణ కన్వీనర్లు మీగడ.ఓబుల్ రెడ్డి,ముల్లా.ఖుద్దూస్,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,కాటూరి శ్రీను,ఎస్ఎంభాషా,యాసిన్, అరిక.రాము,అల్లాబకాష్,జిలానీ, మౌలాలి,సురేష్, వి.సూరి,శ్రీకాంత్,ముక్కర.కిరణ్,బుజ్జి,నజీర్,అహమద్,రఫీ,బొడ్డు సుబ్బయ్య,అంకిత మోహనరావు, సామి.రజా.వి.వెంకటేశ్వర్లు,రమేష్ తదితరులు పాల్గున్నారు

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి



పొదిలి,మేజర్ న్యూస్ :పొదిలి పట్టణముతో పాటు, మండలంలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలు మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై వి వేమన ప్రజలను కోరారు. ఈ నెల 7న జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలలో ఏర్పాటు చేసుకొనే విగ్రహాల వద్ద ఉత్సవాలు, పూజా కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. మండపాల వద్ద వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొనే వారు గతంలో మాదిరిగా కాకుండా సింగిల్ విధానం ద్వారా అనుమతి పొందవచ్చు అన్నారు. ముఖ్యంగా యువకులు ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎటువంటి రాగద్వేషాలకి తావివ్వకుండా చూసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విగ్రహాలకు రాత్రి వేళలో కాపలా ఉంచుకోవాలన్నారు.